క్లుప్తంగా

మాన్యం కౌలుకు వేలం



వేలం నిర్వహిస్తున్న అధికారులు

నందికొట్కూరు: స్థానిక ఆంజనేయస్వామి, మల్లేశ్వరస్వామి దేవస్థానాలకు చెందిన భూముల కౌలుకు వేలం పాటలు నిర్వహించినట్లు దేవదాయ శాఖ పర్యవేక్షణ అధికారి కార్తిక్, ఈఓ సాయికుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో మూడేళ్ల పాటు కౌలు హక్కులకు బహిరంగ వేలం నిర్వహించారు. మొత్తం 45.95 ఎకరాలకు ఏడాదికి రూ.5.7 లక్షల చొప్పున్న మూడేళ్లకు రూ.15.21 లక్షలకు రైతులు దక్కించుకున్నారన్నారు. దీంతో గతేడాది కంటే అదనంగా రూ.1.86 లక్షల ఆదాయం సమకూరిందని చెప్పారు.

మహానందిలో వైభవంగా పల్లకీసేవ



పల్లకీసేవ నిర్వహిస్తున్న ఆలయ సిబ్బంది

మహానంది: మహానందీశ్వర దంపతులకు శుక్రవారం రాత్రి పల్లకీ సేవను వైభవంగా నిర్వహించారు. టెంపుల్ ఇన్‌స్పెక్టర్ పి. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుడు రవిశంకర్ అవధాని, అర్చకులు మహానందీశ్వరస్వామి ఉత్సవమూర్తులను అలంకరించారు. గణపతి పూజ, హారతులు ఇచ్చి స్వామి, అమ్మవార్లను పల్లకీలో కొలువుంచారు. ఆలయ ప్రాకారంలో కనుల పండువగా ఊరేగించారు. భక్తులు పల్లకీ మోస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

నూతన గదుల ప్రారంభోత్సవం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలంలోని వీరశైవ లింగాయత్ సత్రంలో నూతనంగా నిర్మించిన 33 గదుల సముదాయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ముందుగా స్వామిఅమ్మవార్ల చిత్రపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సత్రం ద్వారా భక్తులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సమావేశంలో శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు, మాజీ ట్రస్ట్‌బోర్డు సభ్యులు విరూపాక్షయ్య స్వామి, వీరశైవ లింగాయత్ సత్రం అధ్యక్షుడు చిత్తరంజన్, కార్యదర్శి ఎస్.నాగరాజు, కోశాధికారి శివప్రకాష్, ఉపాధ్యక్షుడు వందనా శంకర్, ఆలయ ప్రధానార్చకులు వీరన్నస్వామి, శివప్రసాద్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

వీనులవిందుగా భక్తి గీతాలాపన



భక్తి గీతాలను ఆలపిస్తున్న కళాకారులు

శ్రీశైలం టెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆలయ దక్షిణ మాడ వీధిలోని నిత్య కళావేదికపై కర్నూలుకు చెందిన ఈఆర్‌కేవీ ప్రసాదరావు వారిచే భక్తిసంగీత విభావరి కార్యక్రమం నిర్వహించారు. గణపతి ప్రార్థన, జయ శివశంకర, శివస్తోత్రం, శ్రీశైలవాస, శంకరా ఓ శంకర, కైలాసగిరి నివాసా, భో శంభో, మొదలైన కీర్తనలను, అష్టకాలను, భక్తి గీతాలను రామకష్ణ, శారద, మునిస్వామి, నాగరాజు తదితరులు ఆలపించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



గాయపడిన పీరయ్య

కొలిమిగుండ్ల: అంకిరెడ్డిపల్లె సమీపంలోని ప్రధాన రహదారిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. వివరాలిలు.. కోవెలకుంట్ల మండల భీమునిపాడుకు చెందిన దూదేకుల పీరయ్య పని నిమిత్తం స్కూటర్‌పై అనంతపురం జిల్లా తాడిపత్రికి బయలు దేరాడు. మార్గమధ్యలోని అంకిరెడ్డిపల్లె శివారులో అదుపుతప్పి కింద పడడంతో పీరయ్యకు తీవ్రగాయాలు కాగా బాలుడు స్వల్పంగా గాయపడ్డాడు. వాహనదారుల సాయంతో ఇద్దరిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో బనగానపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

వేసవిలో బాల్ బ్యాడ్మింటన్ శిబిరాలు

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని నంది పైప్స్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో పిల్లల కోసం బాల్ బ్యాడ్మింటన్ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి కర్నూలు జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షుడు వంశీ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్పీవైరెడ్డి ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. పిల్లలకు ఆటల్లో నైపుణ్యం పెంపొందించడమే లక్ష్యంగా పోటీలు జరుగుతాయన్నారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ విభాగాలకు అధ్యక్షుల నియామకం

ఆత్మకూరు: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శ్రీశైలం, ఆత్మకూరు, వెలుగోడు, మహానంది, బండిఆత్మకూరు మండలాలకు పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఆత్మకూరు మండలం

యూత్ వింగ్ అధ్యక్షుడిగా మురళీధర్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఉమాదేవి, రైతు విభాగం- బి.రామచంద్రారెడ్డి, బీసీ సెల్ -డి.రవీంద్ర, ఎస్సీ సెల్- ఎం.ప్రకాష్, ఎస్టీ సెల్- జి.రవినాయక్, మైనార్టీ సెల్-సి.మౌలాలి, క్రిస్టియన్ మైనార్టీ సెల్-పుల్లయ్య, స్టూడెంట్ వింగ్ -ధనుంజయుడు, పంచాయతీరాజ్ వింగ్ -సామన్న, ఆర్‌టీఐ వింగ్ -శివశంకర్, వలంటీర్ వింగ్- హరికృష్ణగౌడ్, వాణిజ్య విభాగం -ముర్తుజావలి, వైఎస్సార్‌టీయూసీ -అహ్మద్‌హుసేన్, సోషల్ మీడియా వింగ్ -హనుమంతరెడ్డి, దివ్యాంగుల విభాగం -టి.ముర్తుజావలి, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా శివరామ్‌లను నియమించారు.

బండిఆత్మకూరు మండలం

మండల యూత్ వింగ్ అధ్యక్షుడిగా దీపక్‌రెడ్డి, మహిళా విభాగం- శోభారాణి, రైతు విభాగం- మహేందర్‌రెడ్డి, బీసీ సెల్- రాగాల రమణ, ఎస్సీ సెల్- గాంధీ, ఎస్టీ సెల్- నాగేంద్రనాయక్, మైనార్టీ సెల్- షమీర్‌బాషా, క్రిస్టియన్ మైనార్టీ సెల్- ఇషాక్, స్టూడెంట్ వింగ్- సూర్యవర్ధన్‌రెడ్డి, పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడిగా శ్రీరామ్‌రెడ్డి, ఆర్‌టీఐ వింగ్- గంగాధర్‌రెడ్డి, వలంటీర్ వింగ్- ప్రసాద్, వీవర్స్ వింగ్- సుబ్బరాయుడు, వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా సుబ్బారెడ్డి, వైఎస్సార్‌టీయూసీ అధ్యక్షుడిగా హజారుద్దీన్, కల్చరల్ వింగ్- శ్రీదేవి, సోషల్ మీడియా వింగ్- రాజేష్, దివ్యాంగుల విభాగం అధ్యక్షుడిగా చిట్టిబాబు, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా రామయ్యలను నియమించారు.

ఆత్మకూరు మున్సిపాలిటీ

ఆత్మకూరు మున్సిపాలిటీ యూత్ వింగ్ అధ్యక్షుడిగా షేక్‌మహబూబ్‌బాషా, మహిళా విభాగం అధ్యక్షురాలిగా దర్గమ్మ, రైతు విభాగం- బైరాపురం రహంతుల్లా, బీసీ సెల్- పగిద్యాల శివకుమార్, ఎస్సీ సెల్ - చిలుక ప్రభుదాస్, ఎస్టీ సెల్-సంపత్‌కుమార్, మైనార్టీ సెల్-ఆర్.మహబూబ్‌బాషా, క్రిస్టియన్ మైనార్టీ సెల్- కలబంది సామ్యూల్, స్టూడెంట్ వింగ్- ఎం .మహబూబ్‌బాషా, మున్సిపల్ వింగ్- పాణ్యం పార్వతి, ఆర్‌టీఐ వింగ్- సయ్యద్ షేక్షావలి, వలంటీర్ వింగ్- కాగుల హేమంత్‌సాయి, వాణిజ్య విభాగం- మురళీకృష్ణ, వైఎస్సార్‌టీయూసీ- బత్తిని సురేషబాబు, సోషల్ మీడియా వింగ్- తౌఫిక్‌బాషా, దివ్యాంగుల విభాగం- ఎం.వేణుగోపాల్, పబ్లిసిటీ వింగ్- మహబూబ్‌బాషాలను నియమించారు.

శ్రీశైలం మండలం

మండల యూత్ వింగ్ అధ్యక్షుడిగా కె.సి.హెచ్. వెంకటేశ్వర్లు, మహిళా విభాగం- నసీమున్నీసాబేగం, బీసీ సెల్- కాశీ, ఎస్సీ సెల్- కాంతారావు, ఎస్టీ సెల్- సీతారామ్‌నాయక్, మైనార్టీ సెల్- షేక్‌ముస్తఫా, క్రిస్టియన్ మైనార్టీ సెల్- డి.మేరీ, స్టూడెంట్ వింగ్- వెంకటసాయి, పంచాయతీరాజ్ వింగ్- దుగ్గే సురేష్, ఆర్‌టీఐ వింగ్- కొమ్ము రవి, వాణిజ్య విభాగం- రఘునాథ్, వైఎస్సార్‌టీయూసీ-శేఖర్, కల్చరల్ వింగ్- సాయిగణేష్, సోషల్ మీడియా వింగ్- నరేంద్రకుమార్, దివ్యాంగుల విభాగం- వీరయ్య, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా వెంకటరమణయ్యలను నియమించారు.

వెలుగోడు మండలం

మండల యూత్ వింగ్ అధ్యక్షుడిగా డి.షంషూర్ వలీ, మహిళా విభాగం- పులి సరస్వతి, రైతు విభాగం- కుల్లాయ్ స్వామిరెడ్డి, బీసీ సెల్- తెలుగు రాజు, ఎస్సీ సెల్- కర్ణయ్య, ఎస్టీ సెల్- సుధాకర్‌నాయక్, మైనార్టీ సెల్- జబీవుల్లా, క్రిస్టియన్ మైనార్టీ సెల్- యేసురత్నం, స్టూడెంట్ వింగ్- జయభరత్‌రెడ్డి, పంచాయతీరాజ్ వింగ్- నవీన్‌కుమార్‌రెడ్డి, ఆర్‌టీఐ వింగ్- వెంకటరెడ్డి, వలంటీర్ విభాగం- పఠాన్ షమీవుల్లా, వాణిజ్య విభాగం- దొంతు శ్రీనివాసులు, వైఎస్సార్‌టీయూసీ- ముల్లాషఫీ, అంగన్‌వాడీ వింగ్- పి.లక్ష్మీదేవి, కల్చరల్ వింగ్- శివరాంరెడ్డి, సోషల్ మీడియా వింగ్- అనిల్‌కుమార్, దివ్యాంగుల విభాగం- రహంతుల్లా, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా రాఘవేంద్ర రెడ్డిలను నియమించారు.

మహానంది మండలం

యూత్ వింగ్ అధ్యక్షుడిగా శివప్రసాద్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా భూలక్ష్మీదేవి, రైతు విభాగం- నగేశ్వరరెడ్డి, బీసీ సెల్- గోపాల్, ఎస్సీ సెల్- గడ్డం చంటి, ఎస్టీ సెల్- తిరుపతయ్య, మైనార్టీ సెల్- మహబూబ్‌బాషా, క్రిస్టియన్ మైనార్టీ సెల్- జగదీష్, స్టూడెంట్ వింగ్- వీరారెడ్డి, పంచాయతీరాజ్ వింగ్- వెంకటేశ్వరరెడ్డి, ఆర్‌టీఐ వింగ్- లక్ష్మిరెడ్డి, వలంటీర్ వింగ్- హుసేన్‌వలీ, వాణిజ్యవిభాగం- సుబ్బరామయ్య, వైఎస్సార్‌టీయూసీ- షేక్‌నూర్‌బాషా, కల్చరల్ వింగ్- నారాయణ, సోషల్ మీడియా వింగ్- కృష్ణ, దివ్యాంగుల విభాగం- బాలకుమార్, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా మద్దిలేటియాదవ్‌లను నియమించారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

నందికొట్కూరు: వైఎస్సార్‌సీపీ మండల అనుబంధ విభాగాల అధ్యక్షులను పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. మండలాల వారీగా నియామక వివరాలు..

కొత్తపల్లి మండలం..

పార్టీ కొత్తపల్లి మండల యూత్ విభాగం అధ్యక్షుడిగా పాలెం లింగారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా సోమల స్రవంతి, రైతు విభాగం అధ్యక్షుడిగా కే.మల్లికార్జునరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడిగా చాకలి శివబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కే. మారెన్న, ఎస్టీ సెల్ అధ్యక్షురాలిగా సుగాలి వీరమ్మ, మైనార్టీ సెల్ అధ్యక్షడిగా ఎస్. ఉస్మాన్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా పరశురాముడు, స్టూడెంట్ విభాగం అధ్యక్షుడిగా కే. శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ విభాగం బోయ నరసింహ, ఆర్టీ విభాగం అధ్యక్షుడు వీ.ఎస్ అక్రం, వలంటీర్ విభాగం షేక్ మౌలాలి, అవేర్‌నెస్ విభాగం బి.లింగస్వామి, వాణిజ్య మోమిన్ బాషా, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షుడు బి.నాగేశ్వరరావు, అంగన్‌వాడీ విభాగం జి. సువర్ణ, కల్చరల్ విభాగం ఎం.రామకృష్ణ, సోషల్ మీడియా సి.భరత్ ప్రవీన్, దివ్యాంగుల విభాగం గడ్డం వెంకటేష్, పబ్లిసిటీ విభాగం బి.నాగరావును నియమించినట్లు కార్యాలయం ప్రకటించింది.

పగిద్యాల మండలం..

యూత్ విభాగం కే. విజయభాస్కరెడ్డి, మహిళా విభాగం కే.రత్నమ్మ, రైతు విభాగం వై. ప్రసాద్ రెడ్డి, బీసీ సెల్ మేకల రవి, ఎస్సీ సెల్ కే.మురళి, ఎస్టీ సెల్ పీ. అరుణ్‌కుమార్, మైనార్టీ సెల్ ఎండీ రఫి, క్రిస్టియన్ మైనార్టీ రవికుమార్, స్టూడెంట్ విభాగం బి.చంద్రమౌళి, పంచాయతీరాజ్ కే.ఆంజనేయులు, ఆర్టీఐ ఎస్. మద్దయ్య, వలంటీర్ విభాగం పి.శేషన్న, అవేర్నెస్ పి.సుబ్బయ్య, వాణిజ్యం పి.సింగోటం, వైఎస్సార్‌టీయూసీ పీ. శివకుమార్, అంగన్‌వాడీ విభాగం కే. రమాదేవి, కల్చరల్ బి.శివ, సోషల్ మీడియా మధు(అల్లరి మధు), దివ్యాంగుల విభాగం పి.వినాయకుడు, పబ్లిసిటీ లోకేష్‌ను నియమించారు.

పాములపాడు మండలం..

యూత్ విభాగం మోహన్‌రెడ్డి, మహిళా విభాగం వై.సర్వవాణి, రైతు విభాగం అంబయ్య, బీసీ సెల్ గోపాల్, ఎస్సీ సెల్ స్వామిదాసు, ఎస్టీ సెల్ భీమ్‌నాయక్, మైనార్టీ సెల్ ఎస్.బాషా, స్టూడెంట్ విభాగం గుణశేఖర్‌గౌడ్, ఆర్టీఐ ఎస్.శివలింగం, వలంటీర్ విభాగం ఎస్.షఫి, వాణిజ్యం మహానందిరెడ్డి, అంగన్‌వాడీ విభాగం బి.శివలక్ష్మి, కల్చరల్ రఘునాయక్, సోషల్ మీడియా సాయికృష్ణ, దివ్యాంగుల విభాగం కే.ఎస్.వీ ప్రభాకర్, పబ్లిసిటి విభాగం అధ్యక్షుడిగా జయశంకర్‌ను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటనలో వెల్లడించింది.

తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను గమనించాలి



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఎ.శోభరాణి

నందికొట్కూరు: పిల్లల ప్రవర్తనలో చోటుచేసుకుంటున్న మార్పులను తల్లిదండ్రులు గుర్తించాలని సీనియర్ సివిల్ జడ్జి ఎ.శోభరాణి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో జరిగిన మిస్సింగ్ చిల్డ్రన్స్ డే మండలం న్యాయ విజ్ఞాన సదస్సు ఆధ్వర్యంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పిల్లలు తప్పిపోయినట్లు ఫిర్యాదులు వస్తే వెంటనే ఐసీడీఎస్, రెవెన్యూ, పోలీసు శాఖ బాధ్యతగా తీసుకొని మిస్సింగ్ వివరాలు సేకరించాలన్నారు. ఆధార్ లేని పిల్లలకు ఖచ్చితంగా తల్లిదండ్రులు ఆధార్ నమోదు చేయించాలని సూచించారు. జూలై 7న జాతీయ నేషనల్ లోక్ అదాలత్ కోర్టు ఆవరణలో జరుగుతుందని చెప్పారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఐసీడీఎస్ సీడీపీఓ కోటేశ్వరమ్మ, లేబర్ అధికారి షమీర్, న్యాయవాదులు వెంకటరాముడు, వెంకటేశ్వర్లు, అరుణ్‌కుమార్, పారా లీగల్ వాలంటీర్లు శోభరాణి పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెను ఢీకొట్టిన కారు

రుద్రవరం: మండల పరిధిలోని నర్సాపురం వద్ద గురువారం రాత్రి ఓ కారు రోడ్డు పక్కనున్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ దిమ్మెను ఢీకొట్టింది. అయితే, కారులో ఉన్న వారికి ప్రమాదం త్రుటిలో తప్పింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. కొందరు భక్తులు అహోబిలం లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని కారులో ఆళ్లగడ్డ వైపు తిరిగి వెళ్తున్నారు. నర్సాపురం సమీపంలోని రవి డిగ్రీ కళాశాల వద్దకు రాగానే కారు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లి అక్కడున్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ దిమ్మెను ఢీకొంది. దీంతో కారు ముందు భాగం దెబ్బతింది. ఆ వాహనంలో ఉన్న నాలుగురు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. అటుగా వెళ్తున్న కొందరు గ్రామస్తులు గమనించి పరుగున అక్కడికి వెళ్లి కారును దిమ్మె నుంచి వెనక్కు తోశారు. కొద్ది సేపటికి తేరుకున్న ఆ నలుగురు అదే కారులో ఆళ్లగడ్డకు వెళ్లి ప్రథమ చికిత్స చేయించుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై పోలీసులను అడగ్గా ప్రమాదానికి సంబంధించి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

జూన్ 10లోగా గృహ నిర్మాణాలు పూర్తిచేయాలి



జూపాడుబంగ్లా జగనన్నకాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

జూపాడుబంగ్లా: జగనన్న కాలనీల్లో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు జూన్ 10వ తేదీలోగా నిర్మాణం పూర్తి చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి నాగరాజరావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గోపీకృష్ణ, హౌసింగ్ ఏఈ జ్యోతి, వివిధ గ్రామ సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 11 జగనన్న కాలనీల్లో 408 పక్కా గృహాలు మంజూరు కాగా ఇప్పటి వరకు 257గృహాలు పూర్తికాగా 152 వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకోని వారికి అదనంగా బీసీ, ఎస్సీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.లక్ష చొప్పున ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. అనంతరం స్థానిక జగనన్న కాలనీని పరిశీలించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



మంచి నీటి ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

కొత్తపల్లి: మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జలజీవన్ మిషన్ కింద రూ.72 లక్షలతో మంచి నీటి ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడవ ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి సురక్షిత మంచినీరు అందిస్తామని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా భూముల ఆన్‌లైన్,భూముల సర్వేకోసం, కొత్త గృహాల మంజూరుకోసం, కొత్త పింఛన్లకోసం, ఇంటి స్థలాలకోసం 18 మంది వినతులు అందజేశారు. డిప్యూటీ తహసీల్దార్లు పెద్దన్న,అరుణ, ఎంపీడీఓ మేరీ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు రెడ్డి, ఏఈ జుబేర్, వైద్యాధికారులు జబీర్, మహమ్మద్ బేగ్, ఏపీఎం పుల్లయ్య, పశువైద్యాధికారి భువనేశ్వరి, ఏపీవో విమలమ్మ, పీఆర్ ఏఈ మద్దిలేటి పాల్గొన్నారు.

కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

డోన్ టౌన్: నిరుద్యోగ యువతకు ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని సంస్థ అడ్మిషన్స్ కో-ఆర్డినేటర్ హరిప్రసాద్ శుక్రవారం తెలిపారు. పదో తరగతి ఆపై చదివిన 18 నుంచి 28 ఏళ్ల వయస్కులు అర్హులన్నారు. బెంగళూరులో 35 రోజుల పాటు ఉచిత వసతితో పాటు కంప్యూటర్ ట్యాలీ, జీఎస్టీ కంప్యూటర్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లిష్, తదితర వాటిపై ఉచిత శిక్షణ ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9000487423 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

మద్యాంధ్ర ప్రదేశ్‌గా మారుస్తున్న ప్రభుత్వం



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

నందికొట్కూరు: రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రజలకు మాట ఇచ్చి మద్యాంధ్రప్రదేశ్‌గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మారుస్తున్నారని, ఇది ఎంత వరకు సమంజసమని సీపీఐ ఎంఎల్ లిబిరేషన్ జిల్లా నాయకులు వెంటేశ్వర్లు ప్రశ్నించారు. శుక్రవారం వాల్మీకి నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో దాహం తీర్చుకోవడానికి గ్లాస్ మంచినీళ్లు దొరకకపోయినా మద్యం మాత్రం డోర్‌డెలివరీ చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని చెప్పారు. నియోజకవర్గంలో మద్యం దుకాణాల్లో క్వాటర్ మద్యం రూ.99లకే ధర ప్రకటించి రూ.120కు విక్రయించడం దారుణమన్నారు.టీడీపీ నాయకులు బెల్ట్ షాపులు పోటాపోటీగా నడుతున్నా పట్టించుకునే నాధుడే లేరన్నారు. గత ప్రభుత్వంలో నాసిరకం మందు సరఫరా చేస్తున్నారని గగ్గోలు పెట్టిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం అదే మందు రంగులు మార్చి అమ్ముతున్నారని విమర్శించారు. బెల్ట్ షాపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు స్వామన్న, లక్ష్మీదేవి, నాగమణి పాల్గొన్నారు.

ప్రీమియం చెల్లింపుల్లో జాప్యం వద్దు



వెలుగోడు: ఎల్‌ఐసీ ఖాతాదారులు ప్రీమియం చెల్లింపులో జాప్యం చేస్తే నష్టపోతారని ఎల్‌ఐసీ బ్రాంచ్ మేనేజర్ పాండురంగ నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఎల్‌ఐసీ ఏజెంట్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రీమియం చెల్లింపు గడువు తేదీలోపు చెల్లించకపోతే పాలసీ లబ్ధిదారులు ప్రయోజనాలకు అర్హత కోల్పోతారని పేర్కొన్నారు. ఖాతాదారులు చాలామంది అవగాహన లేక రెండు, మూడు నెలలకు, ఆరు నెలలకు ప్రీమియం చెల్లిస్తుంటారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఒకవేళ నెల దాటిన తర్వాత ప్రీమియం చెల్లించకుంటే ప్రమాదవశాత్తు రిస్క్ జరిగిందంటే సంస్థ నుంచి డబ్బులు రావన్నారు. ఆన్‌లైన్‌లోనే ప్రీమియం చెల్లించవచ్చని తెలిపారు.

మాట్లాడుతున్న బ్రాంచ్ మేనేజర్

26న సదస్సును జయప్రదం చేద్దాం



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

ఆత్మకూరు: ఈ నెల 26న పట్టణంలోని థెరిస్సా కాలేజీలో నిర్వహించనున్న సదస్సును జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రణధీర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం కరపత్రాలు విడుదల చేశారు. ముఖ్య అతిథిగా సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె.ప్రభాకర్‌రెడ్డి హాజరవుతారన్నారు. పార్టీ నాయకులు చంద్ర, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయ సహాయం

- వన్‌స్టాప్ సెంటర్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

నంద్యాల(న్యూటౌన్): హింసకు గురైన మహిళలకు వన్ స్టాప్ సెంటర్ ద్వారా న్యాయ సహాయం, కౌన్సెలింగ్ సత్వరం అందించాలని వన్‌స్టాప్ సెంటర్ అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మిషన్ శక్తి సమీకృత మహిళా సాధికారత కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవసరం ఉన్న మహిళలకు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. 2024 ఆగస్టు 1న వన్ స్టాప్ సెంటర్ ప్రారంభమైందని, నాటి నుంచి ఇప్పటి వరకు 32 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా వన్ స్టాప్ సెంటర్‌లో ఆశ్రయం పొందిన మహిళలు కౌన్సెలింగ్ పొందిన అనంతరం స్వస్థలాల్లో వారు ఎలా ఉన్నారో ఆరా తీయాలన్నారు. కలెక్టరేట్‌లో కూడా మహిళలు అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లతో పాటు వన్‌స్టాప్ సెంటర్ చిరునామా, సీసీఏ నెంబర్లు కూడా ఏర్పాటు చేయాలని వన్ స్టాప్ సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా విద్యార్థి దశలోనే పిల్లలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలను నియంత్రించడానికి పెళ్లిల సమయంలో వివాహ వేదిక బుక్ చేసుకునే సమయంలో వధువు, వరుడి పుట్టిన తేదీలను పరిశీలించాలన్నారు. అదే విధంగా వన్ స్టాప్ సెంటర్‌లో సైకో సోషల్ కౌన్సిలర్ పోస్టును భర్తీ చేసేలా ఫైల్ ప్రాసెస్ చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో స్వీయ రక్షణ కోర్సులను జూన్‌లో ప్రారంభించి సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థినులు, మహిళలు వారి మొబైల్‌ఫోన్‌లలో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. శక్తి యాప్ ఆవశ్యకతను వన్‌స్టాప్ సెంటర్ సిబ్బంది శక్తి టీమ్ ద్వారా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జ్ ఐసీడీఎస్ పీడీ తేజేశ్వరి, డీఈఓ జనార్దన్ రెడ్డి, ఐటీడీఏ పీఓ వెంకట శివ ప్రసాద్, యువజన సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదాబేగం, జిల్లా ఖజానా శాఖ అధికారి లక్ష్మీదేవి, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహాపర్వీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లలో మెరుగైన వసతులు కల్పించండి

జిల్లా పరిధిలోని ఏడు ఆర్టీసీ బస్టాండ్‌లలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి డిపో మేనేజర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తన చాంబర్ నుంచి ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బస్టాండ్లలో వసతుల కల్పనపై సమీక్షించారు. ప్రతి బస్టాండ్‌లో శుభ్రతతో పాటు తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నిరుపయోగంగా ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. సమావేశంలో నంద్యాల ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రజియా సుల్తానా, డిపో అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పొలం రస్తా కోసం ఘర్షణ.. కేసు నమోదు

జూపాడుబంగ్లా: పొలం రస్తా విషయంలో రైతుల మధ్య ఘర్షణ చోటుచేసుకొన్న సంఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మినారాయణ శుక్రవారం తెలిపారు. వివరాలు..మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ షరీఫ్ తరిగోపుల రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 25/బీ1, 25/బీ2లో ఏడు ఎకరాల పొలం ఉంది. పొలానికి గ్రామానికి చెందిన షేక్‌జాకీర్, షేక్‌షాకీర్ పొలాల మీదుగా మొదటి నుంచి రస్తా ఉంది. ఈ దారిలోనే మహమ్మద్ షరీఫ్ తన పొలానికి వెళ్లేవాడు. గతంలో షేక్ షాకీర్, షేక్‌జాకీర్‌లు బోరు పైపులైన్ వేసుకొంటుండగా తన పొలంలో పైపులైన్ వేసుకోవద్దని మహమ్మద్ షరీఫ్‌వారికి సూచించాడు. దీన్ని మనస్సులో పెట్టుకొని తమ పొలాల గుండా రస్తా లేదని అటకాయించడం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో గురువారం షరీఫ్ ఎద్దులబండి తోలుకొని తన పొలానికి వెళ్తుండగా తమ పొలంలో వెళ్లరాదని జాకీర్, షాకీర్ అడ్డగించి షరీఫ్‌ను నాటుకట్టెతో కొట్టారు. బలమైన గాయాలు కావడంతో కేకలు వేయగా పొలంలో ఉన్న అతని కుమారులు వచ్చి తండ్రిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఔట్ పోస్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

సాగునీరు అందించే వరకు ఉద్యమం



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వామపక్షాల నాయకులు

నందికొట్కూరు: మిడుతూరు మండలంలోని మెట్ట భూములకు సాగు, తాగునీరు అందించే వరకు విడతల వారీగా ఉద్యమిస్తామని వామపక్షాల నాయకులు లాజరస్, వెంకటేశ్వర్లు ఎస్ఎండీ రఫి, రమేష్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏడాదైన ఆచరణలోకి తీసుకురాలేదన్నారు. మెట్ట భూములకు హంద్రీనీవా కాలువ నుంచి లిఫ్ట్ ద్వారా సాగునీరు ఇవ్వాలని కోరారు. పాలకులు మారినా నియోజకవర్గంలో ఎలాంటి మార్పులు లేవని మండిపడ్డారు. నియోజకవర్గం నుంచి తెలుగుగంగ, అలగనూరు, ఎస్సార్‌ఎంసీ, ఎస్సార్‌బీసీ, హంద్రీనీవా ద్వారా ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తున్నారే తప్ప స్థానిక మండలాలకు ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. చుట్టు నీరు ఉన్న పొలాలను పండించే పరిస్థితి లేదని గుర్తు చేశారు. 2024 ఎన్నికల ముందు పటేల్ సెంటర్‌లో సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. సమావేశంలో నవీన్‌కుమార్, ఏసన్న, నరసింహులు పాల్గొన్నారు.

జీవ వైవిధ్య పోటీల్లో ప్రతిభ



మాట్లాడుతున్న డీఈఓ

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని ఉప విద్యాశాఖ కార్యాలయంలో పర్యావరణ సుస్థిరాభివృద్ధి అనే అంశంపై నిర్వహించిన డ్రాయింగ్, వ్యాసరచన, క్విజ్ జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రెడ్డి, ఉప విద్యాశాఖ అధికారి శంకర్‌ప్రసాద్, డోన్ ఉప విద్యాశాఖ అధికారి వెంకటరామిరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కో ఆర్డినేటర్ కేవీ సుబ్బారెడ్డి అభినందించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో డీఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రకృతిని పరిశీలించి అవగాహన చేసుకోవాలన్నారు. భూమి మీద రకరకాల జంతువులు, మొక్కలను రక్షించి తద్వారా జీవ వైవిధ్యాన్ని పెంచాలన్నారు. ఇలా చేయడం ద్వారా మంచి గాలి, ఆహారం, తీసుకుంటూ ఆనందంగా, ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్‌సీసీ సమన్వయకర్త చంద్రశేఖర్‌రెడ్డి, సుందర్‌రావు, ఉపాధ్యాయులు శేషఫణి పాల్గొని ప్రతిభ చాటిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లతో పాటు జ్ఞాపికలు అందజేశారు.